


ఈకాలం
THE HONEST TELUGU DAILY




### ఆదిలాబాద్ లో బిజెపికి ఇచ్చిన ప్రజా తీర్పునకు..



# సార్థకం దక్కేనా!?

## అనైతిక పొత్తులకు పార్టీల కసరత్తు?

ఆదిలాబాద్ వాసులు బిజెపి పార్టీకి ఇచ్చిన ప్రజా తీర్పునకు సార్థకం దక్కాలంటే ఆ పార్టీ మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకోవాలి. కానీ, ఆ దిశగా అడుగులు వేయడంలో కొన్ని పార్టీలు అవాంతరాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బిజెపి పార్టీ మొత్తం 21 వార్డులు గెలువగా, ఎమ్మెల్యే, ఎంపీ కలిపి వారి సంఖ్య 23కు చేరింది. మరో ముగ్గురు కౌన్సిలర్లు సపోర్ట్ చేస్తే ఈ పార్టీ చైర్మన్ పీఠం దక్కించుకుకోవచ్చు. ఈ లెక్కన వీరికి పీఠం దక్కకుండా ప్రత్యర్థి పార్టీలు అన్నీకలిసి పన్నాగం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆ పార్టీలు అన్ని కలిసినా పీఠం దక్కించు కోకపోవడంతో ఇండిపెండెంట్ లను నయానోబయానో ఒప్పించైనా సరే అనైతిక పొత్తులు చేసిమరీ పీఠం దక్కించుకునేలా రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, ఆదిలాబాద్ మున్సిపాలిటీని వదులుకోవాలనే దిశగా ప్రజలు గెలిపించిన పార్టీపై తీవ్రమైన ఒత్తిడి వస్తున్నట్లు సమాచారం. మొత్తంగా ఆదిలాబాద్ మున్సిపల్ పీఠం ప్రజలు గెలిపించిన బిజెపి పార్టీ దక్కించుకుంటుందా? లేదా అనైతిక పొత్తులు దక్కించుకుంటాయా? వేచి చూడాల్సిందే.

- Devender N, Eekalam News..





